# Revenue (1897) Department.

ROUTINE SERIES.

**G.O., No.** 2380

**DATED** 24th Dec

---

**[Despatch Abstract.]**

Petition from X certain ryots Voolasunthakonda village, Ramallakota Taluq, Kurnool Distt. praying for exemption from paying the kist disposed of under Para II of C. Petition Rules.

## BACK PAPERS.

| G.O. | No | Department. | Date. | G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

## FURTHER PAPERS.

| G.O. | No. | Department. | Date. | G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

# Revenue (1897) Department.

**CURRENT No.** 10593

**From** H. A. Sim. Esq. I.C.S. Private Secretary to H. E. the Governor

**Order** R No. 2350 d/24th Dec 97

Para II (C. Petn Rules)

17/12/97

**No.**

**Dated** 14th Dec 97.

**Received** 16th "

**Registered** 17 "

**Enclosures**

**Spare copies** 2

### SUBJECT.

Transfers a petition dd 2nd Decr 97 from certain ryots of Vooloo-ventakonda village Ramalakota Tq. Kurnool Dt. praying for exemption from paying the kist.

(By order)

To The Petrs. } Despd. 30/12.

Note It seems hardly necessary to send the petition to the Canarese Translator to Govt. for translation.

[signature]

17.12.97.

J.A. 17.12.97

Private Secretary 17

## BACK PAPERS.

| G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|
| | | | |

## FURTHER PAPERS.

| G.O. | No. | Department. | Date. |
|---|---|---|---|
| | | | |

PETITION

3393

REVENUE DEPT.

R. S.

1897 సం॥రం డిశంబరు 2 తేది.

# కర్నూలుజిల్లా రామళ్ళకోట తాలూకా పులువెందకొండ.

పులువెందకొండ గ్రామస్తులగు రహితులు వుదయం 9 ఘంటలపుడు హైరోడ్డు పక్కన సత్రంలో సభచేరినారు.

షుమారు 50 మందికంటే యెక్కువ 60 మందికంటే తక్కువగా రహితులు వచ్చివుండిరి.

యీ సభకు రహితుగావుండే మహంకాళి రమణయ్యశెట్టిగారు సభాధికారులుగావుండే లాగున యావత్తుమంది సభికులుగావుండే రహితులు వకటే అభిప్రాయముతో వొప్పుకొన్నారు.

మహంకాళి రమణయ్యగారు సభాధ్యక్షులుగా యేర్పడిరి.

యీ సభలో అయిన తీర్మానములు వివరము.

గ్రామస్తులు పన్నుకు తగాదా చేయుచున్నారు.

యీ సంవత్సరము యీ గ్రామంలో పునాసపయిర్లు ఆరిపోయి కొన్ని ప్రదేశములలో 2 అణాల భాగము కొన్ని ప్రదేశములలో వక అణా భాగము కొన్ని భూముల యేమాత్రం ఫలము లేకుండానున్ను జొన్నపయిరు అయివున్నది.

కొఱ్ఱపయిరు మాత్రం మొదట వేశిన భూములలో 4 అణాల వంతున 4, 5 చేలు ఫలించి వున్నవి మిగత భూములు వక వంతున ఫలించినందున కోశే కూలికి సరిపోయినది.

యిపుడు నిలువనవుండే కంది పయిరు పత్తి పయిరు పెసరి పైరుపండే వుమేదులేదు వాడిపోతూవున్నవి ప్రత్యేక్షము చూచితే తెలియగలదు.

తెల్లజొన్నచేలు కొన్ని భూములు మొలియలేదు కొన్నిభూములు పలచగ మొలిచినవి కొన్ని భూములు మొలిచియుండే చేలలో జిగి తెగులు సంభవించి వాటియొక్క సుల్లు చచ్చిపోతూవున్నవి.

హస్త కార్తెలో సగం మొదలుకొని యీ సారికి మావూరిలోనున్న యీ ప్రాంత్యములందున్ను వర్షము లేనందున పయిమేరకు పయిరులు పండనట్టు రహితులు అభిప్రాయపడుచున్నారు.

యిదివరకు గ్రామానికి యే అధికార్లేగాని వచ్చి తనిఖీచేసి వుండలేదు.

నిరుడే యీగ్రామమునకు క్షామం సంభవించియుండెను. ఆసంగతినిన్ని 1897 సం॥రం జులాయినెల చ 7 తేదిన జరిగించిన సభలో తీర్మానించబడి తెల్పుకోబడి వుండిన్ని యీగ్రామం పన్నులు పూరా వసూలు చేశియున్నారు.

అదివరలో వుండిన నెమ్మదినిబట్టిన్ని కొంతమంది రహితులు యెద్దులును అమ్మి డిమాండ్లపైన పన్నులు యిచ్చియున్నారు.

యింకా కొంతవరకు శిలుకుబాకి వుండిన్ని డిమాండ్లపైన మేతలు, సొప్పలు అమ్మి పన్నుచెల్లించియున్నారు.

యీ సంవత్సరము గ్రామం రహితులు యావత్తుమంది నిస్సారముగా యున్నారు యీ సంవత్సరము గడవలేరు.

యీవిషయములో సభికులు యావత్తుమంది రహితులు యేకాభిప్రాయముతో తీర్మానించియున్నారు.

ప్రస్తుతం పన్ను తగాదా నాలుగు నెలలవరకు వసూలు చేయకుండా నిలుపుతున్న యీలోపల రహితులు చెప్పుకొనే సంగతులు నిజమైనది అబద్ధమైనది తగిన అధికార్లనుపంపించి తనిఖీచేయించుతూ పొలములలోనున్న మాయిండ్లలోనున్న వుండేధాన్యములను తనిఖీచేశి విచారించి పన్ను మాఫీచేయించవలసినదిగా సర్కారువారిని వేడుకొనేలాగున సభికులు యేకాభిప్రాయముతో తీర్మానించియున్నారు.

యీతీర్మానం నకలు రివిన్యూ బోర్డువారికిన్ని కలెక్టర్ దొరవారికిన్ని, డివిజను ఆఫీసరుగారికిన్ని, తహశీల్దార్లవారికిన్ని పంపవలసినదిగా సభికులు తీర్మానించియున్నారు.

మహంకాళి రమణయ్యా చేవ్రాలు,

ప్రెసిడెంటు,

కర్నూలుజిల్లా రామళ్ళకోట తాలూకా పులువెందకొండ.